క్లుప్తంగా

మంత్రికి పరామర్శ

యాదగిరిగుట్ట: థైమస్ గ్రంధి తొలగింపు శస్త్ర చికిత్స చేయించుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం కలిసి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

నూతన కమిటీ ఎన్నిక

వలిగొండ : మండలంలోని మద్దాపురం గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన గ్రామ శాఖను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సూది నర్సిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా కందాటి నిఖిల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా నాయిని మాధవ రెడ్డి, సామ చంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నర్సిరెడ్డి, కృష్ణారెడ్డి, రాజదేకర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి ఎన్నుకున్నారు. అనంతరం వారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి పూలమాలతో శాలువాలతో సన్మానించారు.

ఆర్థికసాయం అందజేత


బీబీనగర్ : చెక్కు అందజేస్తున్న పీవీ శ్యామ్‌సుందర్ రావు

బీబీనగర్: మండల కేంద్రానికి చెందిన దావత్ భాను ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యామ్‌సుందర్‌రావు సోమవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.50వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆయన వెంట బీజేపీ నాయకులు పిట్టల అశోక్, సురకంటి జంగారెడ్డి, పొట్ట నవీన్, సత్యనారాయణ, సుదర్శన్, పృధ్వీ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని పెద్దపడిశాల గ్రామానికి చెందిన వడ్డె వీరయ్య , గడ్డం ప్రసాద్ కుటుంబాలకు సోమవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ చెరో రూ.5వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్డా డైరెక్టర్ ఇమ్మడి దశరథ గుప్తా, మాజీ జడ్పీటీసీ విశాలాక్ష్మి, ఆకుల ఆంజనేయులు, సోంమల్లు, అనిల్, నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.

భువనగిరి రూరల్: బండసోమారం గ్రామానికి చెందిన యాట కిష్టమ్మ మృతి చెందింది. చందుపట్ల ప్రాథమిక వ్యవసాయ సంఘం పరిధిలోని సంఘం డివిడెండ్ నిధి నుంచి బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం రూ.30 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఎలిమినేటి మల్లా రెడ్డి, డైరెక్టర్లు భూర్గా సౌజన్య, నల్ల లక్ష్మీ, పెద్దింటి మల్లా రెడ్డి, సంఘ సిబ్బంది సీఈఓ దంతూరి నర్సింహ్మా, నల్లమాసు రాములు, ముస్కు నవీన్ కుమార్ రెడ్డి, నానమ్ కష్టా గౌడ్ పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

భువనగిరిటౌన్ : పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఐద్వా ఆధ్వర్యంలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ చట్టసభల్లో మహిళల వాటా సాధించేందుకు పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు కల్లూరి నాగమణి, మందడి మంజుల, మాధవి, కరుణ, హారిక, పద్మ, పుష్పలత, లక్ష్మీ, ధనమ్మ, అంజలి, సునీత పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

చౌటుప్పల్ : ఈ నెల 12న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించనున్న పార్లమెంట్ మార్చ్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సోమవారం ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో శివకుమార్, ప్రకాష్, మనోజ్, నరేష్, విక్రం, సాగర్, శ్రావణ్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా లింగస్వామి

చౌటుప్పల్ : మండల పరిధిలోని పంతంగి గ్రామానికి చెందిన బోయ లింగస్వామిని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

గుండాల : మండల కేంద్రంలో శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయ సప్తదశ వార్షికోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జె.కృష్ణయ్య, ఎస్.రామచంద్రయ్య, వెంకన్న, బి.నాగరాజు, ఎస్.శ్రీనివాస్, భిక్షం, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌శర్మ పాల్గొన్నారు.

నేటి నుంచి సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు

చౌటుప్పల్: మండల కేంద్రంలో మంగళవారం నుంచి రెండు రోజుల పాటు నిర్వహించనున్న సీపీఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల ఏర్పాట్లను సోమవారం ఆ పార్టీ నాయకులు పరిశీలించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎండీ.పాష, బండారు నరసింహ, గంగదేవి సైదులు, దండ అరుణ్‌కుమార్, తడక మోహన్, దాసు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య శ్రీ రాముడి అక్షింతల పంపిణీ


చౌటుప్పల్ : అక్షింతల కలశాలతో ర్యాలీ నిర్వహిస్తున్న భక్తులు, నాయకులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో అయోధ్య శ్రీరాముడి అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. సీతారామ చంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, వీహెచ్‌పీ ప్రతినిధి కొంతం అనంతరెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, భీమిడి మోహన్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, వనం ధనుంజయ్య, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కాంశెట్టి భాస్కర్, ఊడుగు మల్లేష్, కాసుల వెంకటేశం, సత్యనారాయణ, తాడూరి పరమేష్, చింతల తిరుమల్‌రెడ్డి, సందగళ్ల సతీష్, వర్కాల కుమార్, కుక్కల నర్సింహ, జక్కర్తి శేఖర్, కంచర్ల వెంకట్‌రెడ్డి, బడుగు కృష్ణ, ఊడుగు రమేష్, గోశిక నర్సింహ, తొర్పునూరి రవి, పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణంలో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను సోమవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇడియా శ్రీనివాస్,కస్తూరి వెంకటేష్, తోట ప్రశాంత్, సముద్రాల రవి పాల్గొన్నారు.

మునిపంపుల గ్రామంలో..

రామన్నపేట : మండలంలోని మునిపంపుల గ్రామంలో సోమవారం శ్రీ అయోధ్య రామయ్య అక్షింతలను పంపిణీ చేశారు. స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్షింతల కలశాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరి శ్యాం, డోగిపర్తి భాస్కర్, జానకి, రాములు, మామిండ్ల కుమారస్వామి, ఏలూరి రవి, యాదాసు లక్ష్మన్, మన్నెం పద్మారెడ్డి, గంజి రామలక్ష్మయ్య, మిర్యాల శ్యాంసుందర్, చొల్లేటి ప్రభాకరాచారి, శేఖర్, రావులనవీన్, రాము,శ్రీకాంత్, బాలు, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.


ఆలేరురూరల్ : అక్షింతలు పంపిణీ చేస్తున్న రామ భక్తులు


రామన్నపేట : మునిపంపులలో..

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బీబీనగర్: కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యామ్‌సుందర్‌రావు అన్నారు. వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని సోమవారం మండల కేంద్రంలో గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందన్నారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ సంకల్ప యాత్ర ప్రొగ్రామ్ కో ఆర్డినేటర్ రాచకొండ కృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని సంగంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కీసరి రాం రెడ్డి ,గంగాపురంరాజేశ్వరి రవి,పద్మ లాలయ్య. మౌనిక, ప్రేమలత, రాజేశ్వరి, జంగమ్మ, జ్యోతి, మంద నరసింహ, కందుల తానిషా, వెలిమినేటి వెంకటేష్, భాస్కర్ గౌడ్, తాడూరి మహేందర్ గంగాపురం నరేష్ తదితరులు పాల్గొన్నారు.


వలిగొండ : కేంద్ర పథకాలను ఆరోగ్య సిబ్బందికి వివరిస్తున్న పీవీ శ్యామ్‌సుందర్‌రావు

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

వలిగొండ : విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధించాలని మండల విద్యాధికారి శ్రీధర్ ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక స్థాయి స్కూల్ కాంప్లెక్స్ శిక్షణ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు పీరియడ్ ప్రణాళిక, వర్క్స్ బుక్స్ అనుసంధానం చేసి అభ్యాసన చేయిస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశీలకులు శ్రవన్ కుమార్ ,నోడల్ అధికారి ఎస్.భాస్కర్, ఆనంద్, లక్ష్మారెడ్డి, నరేందర్ రెడ్డి, కుమారస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీధర్

తప్పులు లేకుండా డేటా నమోదు చేయాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రజాపాలన దరఖాస్తుల డేటాను తప్పులు లేకుండా నమోదు చేయాలని తహసీల్దార్ వీరాభాయి అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో మొత్తం 11,358 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. నిర్ణీత గడువులోగ ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

దరఖాస్తులను జాగ్రత్తగా ఎంట్రీ చేయాలి

మోటకొండూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తును అత్యంత జాగ్రత్తగా డేటా ఎంట్రీ చేయాలని మండల ప్రత్యేక అధికారి డీసీఓ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించి మాట్లాడారు. సమగ్ర వివరాలను తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వీరస్వామి, కిషన్, దేవరకొండ శ్రీవాణి, సందీప్ ఉన్నారు.


మోత్కూరు : దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు

అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

రాజాపేట : అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం పేరుతో ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే రెండు పథకాలను అమలు చేసిందన్నారు. క్యాబినెట్ మీటింగ్ సమావేశంలో మరో రెండు పథకాలను రెండు రోజుల్లో ప్రభుత్వం అమలు చేయనుందన్నారు. ధరణి పోర్టల్ సరిచేస్తేనే రైతుల భూ సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలమణి, జెడ్పీటీసీ గోపాల్ గౌడ్, మార్కెట్ కమిటి చైర్మన్ జ్యోతి, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని పలువురు లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను సోమవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధీర్ రెడ్డి, ఎంపీడీఓ సరిత, తహసీల్దార్ శ్రీనివాస రావు, డీటీ రామానుజా చార్యులు, ఎంపీఓ మాలిని పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో సోమవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధ, ఎంపీపీ చీర శ్రీశైలం, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డీటీ నర్సింగరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి కృషి చేస్తా

తుర్కపల్లి : మండల అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని పలువురు లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బిక్కు నాయక్, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, వైఎస్ ఎంపీపీ మహదేవుని శ్రీనివాస్, ఎంపీడీఓ ఉమాదేవి, తహసీల్దార్ దేశనాయక్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


రాజాపేట : కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ముగిసిన అంతర్ కళాశాలల క్రికెట్ టోర్నమెంట్


విజేత జట్టుకు షీల్డు అందజేస్తున్న సుధాకర్‌రెడ్డి

చౌటుప్పల్: మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో గల ఎంఎంఆర్ ఫిజికల్ ఎడ్యుకేషనల్ కళాశాలలో మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈ నెల 3న ప్రారంభమైన అంతర్ కళాశాలల క్రికెట్ టోర్నమెంట్ సోమవారంతో ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో మహాత్మాగాంధీ యూనివర్సిటీపై తంగడపల్లిలోని ఎంఎంఆర్ ఫిజికల్ ఎడ్యుకేషనల్ జట్టు గెలుపొందింది. కస్టమ్స్ అండ్ ఎక్సైజ్ శాఖ రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ సీహెచ్. సుధాకర్ రెడ్డి ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు, ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లోని గెలుపోటములు జీవితంలో ఎన్నో అంశాలపై ప్రభావితం చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మురళి, పెసరు శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ సత్యనారాయణరాజు, డాక్టర్ సంజయ్‌సాహూ, డాక్టర్ దిలీప్‌కుమార్, ప్రసాద్‌రావు, విజయరాణి తదితరులు పాల్గొన్నారు.

దివీస్ పరిశ్రమ సేవలు అభినందనీయం

చౌటుప్పల్ : విద్యాభివృద్ధికి దివీస్ అందిస్తున్న సేవలు అభినందనీయమని సర్పంచ్ ముద్దం సుమిత్రసత్తయ్య అన్నారు. మండల పరిధిలోని అంకిరెడ్డిగూడెం గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు సోమవారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు, షూ పంపిణీ చేశారు. వైద్యశిబిరం ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి దివీస్ ఎంతో తోడ్పాటునిస్తుందన్నారు. అదే విధంగా మండలంలోని కాట్రేవు గ్రామంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్లు శ్రీనివాస్‌రెడ్డి, బీమగోని అండాలు, కాట్రేవు ఎస్ఎంసీ చైర్మన్ బచ్చ సత్యనారాయణ, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ ముద్దం సుమిత్ర

బీఎస్పీ భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్‌గా అభయేందర్

సంస్థాన్ నారాయణపురం: బీఎస్పీ భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్‌గా మండలానికి చెందిన ఐతరాజు అభయేందర్‌ను నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ సోమవారం ఉత్వరులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ గెలుపుకోసం కృషి చేస్తానన్నారు.

జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక


మనూష

తుర్కపల్లి : జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు వాసాలమర్రి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని బండారు మనూష ఎంపికైంది. ఇటీవల ఆదిలాబాద్ జిల్లా నిర్మల్‌లో జరిగిన అంతర్ జిల్లా సాఫ్ట్ బాల్ క్రీడల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందని పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం తెలిపారు. ఈ నెల 10వ తేదీ నుంచి 15 వరకు రాజస్థాన్ బికానూర్‌లో జరుగనున్న జాతీయ క్రీడల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో ఎంపికైన మనూషను గ్రామ సర్పంచ్ పోగుల ఆంజనేయులు ఎంపీటీసీ నవీన్ కుమార్, ఎస్ఎంసీ చైర్మన్ బొల్లారం రేఖ, ఉపాధ్యాయులు అభినందించారు.

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

గుండాల : బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని సీఆర్‌పీ లింగయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న తమ్మిశెట్టి యామి, మహేందర్, నరేష్, చింతల అభిలాష్‌లను సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు.

నేటి నుంచి క్రికెట్ పోటీలు

మోత్కూరు : మండలంలోని అనాజిపురం గ్రామంలో ఈ నెల 9నుంచి 16వ తేదీ వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు సుభాష్‌చంద్రబోస్, క్రికెట్ టోర్నమెంట్ కమిటీ నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ బహుమతి రూ.20 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహుమతి రూ.10 వేలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

15నుంచి మానాయికుంటలో..

అడ్డగూడూరు : మండలంలోని మానాయికుంట గ్రామంలో ఈ నెల 15నుంచి ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు చెగువేరా యూత్ కమిటీ నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాల కోసం 8367324005, 9553461014 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

పెండింగ్ చలాన్లు చెల్లించాలి

యాదగిరిగుట్ట: వాహన యజమానులు తమ వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లు చెల్లించాలని యాదగిరిగుట్ట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎస్.లింగయ్య సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 10లోపు చలాన్లు కడితే ప్రభుత్వం పెండింగ్ చలాన్లపై ప్రకటించిన రాయితీ వర్తిస్తుందన్నారు.

అక్రమంగా విద్యుత్ వాడితే చర్యలు

మర్రిగూడ: అక్రమంగా విద్యుత్ ఉపయోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని విద్యుత్ అధికారులు హెచ్చరించారు. సోమవారం మర్రిగూడ మండల వ్యాప్తంగా దేవరకొండ, నాంపల్లి ఏడీలు సైదులు, సాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. దాదాపు 40 వరకు అనుమతులు లేకుండా విద్యుత్ ఉపయోగిస్తున్న వారిని గుర్తించినట్లు తెలిపారు. వారికి జరిమానా విధిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ రాజేష్‌తోపాటు పలు మండలాల ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

న్యూ ఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణ


భూదాన్‌పోచంపల్లి : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పద్మశాలీ మహాజన సంఘం నాయకులు


ఆలేరురూరల్ : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న వాసవీ పరపతి సంఘం సభ్యులు


భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం పద్మశాలీ మహాజన సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన న్యూ ఇయర్ క్యాలెండర్‌ను మహాజన సంఘం నాయకులు ఆవిష్కరించారు. అంతకుముందు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, ఉపాధ్యక్షుడు బోగ నర్సింహ, బాలరత్నం, గుండు పాండు, గంజి అంజయ్య, వనం మల్లేశం, సంగెం చంద్రయ్య, రుద్ర శ్రీశైలం, కడవేరు వెంకటేశం, భోగ చంద్రశేఖర్, రాజారమేష్, సూరెపల్లి శ్రీనివాస్, రుద్ర పాండురంగశాస్త్రి, రుద్ర వెంకటయ్య, తుకారాం, చెన్నకేశవులు, గుండు బాల్‌నర్సింహ, భారత భూషణ్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు మున్సిపాలిటీలోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో సోమవారం నూతన క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవీ సంఘం అధ్యక్షుడు ఇడియా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సారాబ్ సంతోష్, నీలా రామన్న అయిత వెంకటేష్, కస్తూరి వెంకటేష్, తోట ప్రశాంత్, సముద్రాల రవి, ఎరం బాలచెందర్, బచ్చు మణికంఠ, కొత్త వీరేషం , జిలల శ్రీను, చందా సాయిబాబా, కస్తూరి శ్రీను, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

స్టోన్ క్రషర్ యజమానులపై చర్య తీసుకోవాలి

బొమ్మలరామారం : నిబంధనలు పాటించని స్టోన్ క్రషర్ యజమానులపై చర్య తీసుకోవాలని ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ మైలారం జంగయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు జిల్లా మైనింగ్ ఏడీ వెంకటరమణకు కలెక్టరేట్‌లో సోమవారం వినతిపత్రం అందజేశారు. కంకర మిల్లుల యజమానులు ఇష్టానుసారంగా బ్లాస్టింగ్‌లు నిర్వహించడంతో ఇళ్లు పగుళ్లు వచ్చి ప్రమాదకరంగా మారుతున్నాయన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అక్రమ తవ్వకాలతో పాటు పేలుళ్లకు పాల్పడుతున్న క్రషర్ యజమానులపై మైనింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

ప్రభుత్వ భూముల గుర్తింపునకు సర్వే


సర్వేలో పాల్గొన్న ఆర్డీఓ జగన్నాథరావు

చౌటుప్పల్ : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ కేంద్రంలోని 171 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమి గుర్తింపునకు సోమవారం రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారు. ఆర్డీఓ జగన్నాథరావు సర్వేను పర్యవేక్షించారు. ఆక్రమణకు గురైన భూమిని గుర్తించి స్వాధీనం చేసుకునేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, డివిజన్ సర్వేయర్ వెంకటయ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రావు, మండల సర్వేయర్ మురళీధరన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గ్రామ శాఖలు, సర్పంచ్‌లు, జడ్పీటీసీలు, కౌన్సిలర్‌లు, యువజన విభాగం, నాయకులు హాజరు కావాలని తెలిపారు.

యాదగిరిగుట్ట: మండలంలోని వంగపల్లి గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, నియోజకవర్గ యూత్ కన్వీనర్ గడ్డమీది రవీందర్‌గౌడ్‌లు సోమవారం ఒక ప్రకటటలో తెలిపారు. సమావేశానికి మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిలు హాజరు కానున్నట్లు తెలిపారు.

11న ఆలయ హుండీ లెక్కింపు

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గల హుండీలను ఈ నెల 11న లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎడవెల్లి నరసింహకు నివాళి

వలిగొండ : మండలకేంద్రానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు ఎడవెల్లి నరసింహ అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. నరసింహ మృతదేహాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిర్పంగి స్వామి , గడ్డం వెంకటేశం, కూర శ్రీనివాస్, కల్కూరి రామచందర్, గర్దాసు నరసింహ, వేముల లక్ష్మయ్య, సైదులు, వేముల నాగరాజు, వేముల జ్యోతిబసు,విష్ణు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి

చౌటుప్పల్ : విద్యార్థులు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల ప్రిన్సిపల్ స్వర్ణరత్నం అన్నారు. మండల పరిధిలోని తూప్రాన్‌పేట గ్రామంలోని గురుకులంలో సోమవారం జన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైంటిఫిక్ రంగోలి, సైన్స్‌ఫెయిర్ నిర్వహించారు. తరగతి గదుల్లో పాఠం రూపంలో నేర్చున్న సైన్స్, గణితం అంశాలను విద్యార్థినులు రంగురంగుల ముగ్గుల రూపంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువులో భయం, ఒత్తిడి ఉండొద్దంటే శాస్త్రీయ విషయ పరిజ్ఞానం ఎంతో అవసరమన్నారు. సబ్జెక్టలలో అవగాహన ఎంతగానో పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యుడు రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి


మాట్లాడుతున్న మధుబాబు

బొమ్మలరామారం : సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త మధుబాబు అన్నారు. మండలంలోని సోలిపేట్ గ్రామంలో గ్రామీణ మహిళా మండలి సౌజన్యంతో సోమవారం రైతు ఉత్పత్తి దారులకు నిర్వహించిన శిక్షణ శిబిరంలో పాల్గొని మాట్లాడారు. జీఎంఎం అధ్యక్షురాలు దూబల విజయ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ మంగళ్ దీపు,ధీశాలీ మహిళ రైతు పరస్పర సంఘం అధ్యక్షురాలు సుజాత, సభ్యులు, సీఈవో హరిలాల్, పద్మ, పర్వాతి,అరుణ,చంద్రకళ, వనమ్మ, అండాలుచ, రామలక్ష్మి, అరుణ, పార్వతి పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భూదాన్‌పోచంపల్లి : చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పోచంపల్లి పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. సందర్భంగా యువజన సంఘం అధ్యక్షుడు గంజి యుగేంధర్ మాట్లాడుతూ త్రిఫ్ట్ పథకాన్ని కొనసాగించాలని, రుణమాఫీ చేయాలన్నారు. పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్కును వినియోగంలోకి తీసుకొచ్చి చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలన్నారు. పోచంపల్లిలో నూలు డిపో ఏర్పాటు చేయాలని అన్నారు. వయస్సుతో నిమిత్తం లేకుండా చేనేత కార్మికులందరికీ బీమా పథకాన్ని వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు సూరెపల్లి రాము, ఉపాధ్యక్షుడు రుద్ర చందు, సహాయ కార్యదర్శి ఆటిపాముల ధర్మేంధర్, పెంట నవీన్ తదితరులు పాల్గొన్నారు.